


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :60 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 03 బుధవారం డిసెంబర్2025




# నిన్నటి నిర్లక్ష్యం... నేటి వైభవం

- అభివృద్ధి పథంలో హుస్నాబాద్
- నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా వందల కోట్ల పనులకు శంకుస్థాపన!
- హుస్నాబాద్ నియోజకవర్గానికి కొత్త జీవం పోస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

అక్షరవిజేత, ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/ హైద్రాబాద్/ హుస్నాబాద్ :
దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచుకోక, పాలకుల నిర్లక్ష్యానికి గురైన హుస్నాబాద్ నియోజకవర్గం ఇప్పుడు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఇక్కడికి విచ్చేసి, భారీగా కేటాయించిన నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.
స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో, హుస్నాబాద్ రూపురేఖలు మారిపోయేలా ప్రభుత్వం భారీ ఎత్తున నిధులను మంజూరు చేసింది. ఈ



కేటాయింపులు నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాయి.

**నిధుల సునామీ:**
రోడ్ల నిర్మాణం, తాగునీటి ప్రాజెక్టులు, సాగునీటి వసతులు, విద్య, వైద్య రంగాల మెరుగుదల కోసం వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు నేడు పట్టాలెక్కనున్నాయి. గత పాలనలో మరుగునపడిన ఈ ప్రాంతం, నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నియోజకవర్గానికి విచ్చేయడం ద్వారా, మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని, ఊపుని ఇచ్చినట్లయింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగబోయే ఈ శంకుస్థాపన కార్యక్రమం, హుస్నాబాద్ అభివృద్ధికి నాంది పలకనుంది.

2



# అఖండ-2 టిక్కెట్ ధరల పెంపు

-ఏపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ




2

# పార్లమెంటులో సర్ ఆందోళనలు

-ఉభయసభల్లో చర్చకు పట్టు

-గందరగోళం మధ్య లోక్‌సభ నేటికి వాయిదా



2



2

# సమానత్వపు మెరుపు

మెట్రోస్టేషన్లలో ట్రాన్స్‌జెండర్ల భద్రతా సిబ్బంది నియామకంపై తెలంగాణ ప్రభుత్వ విప్లవాత్మక అడుగు

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్ / హైద్రాబాద్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సమ్మిళితం దిశగా మరో ముందడుగు వేసింది. ట్రాన్స్‌జెండర్ సమాజానికి గౌరవప్రదమైన ఉపాధిని కల్పించాలనే లక్ష్యంతో, హైదరాబాద్ మెట్రో రైలులోని భద్రతా విభాగంలో 20 మంది ట్రాన్స్‌జెండర్ సిబ్బందిని నియమించింది. రాష్ట్ర ప్రభుత్వ నూతన విధానానికి నిదర్శనంగా ఈ సిబ్బంది ఎంపిక చేసిన మెట్రోస్టేషన్లలో సోమవారం (డిసెంబర్ 2, 2025) విధుల్లో చేరారు.

**ఉపాధి, భద్రతకు వారధి:**
తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ట్రాఫిక్ నియంత్రణ వంటి రంగాల్లో ట్రాన్స్‌జెండర్లను వినియోగించుకుంటూ వారికి చేయూతనిస్తోంది. తాజాగా మెట్రోలో నియామకం అనేది ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, ముఖ్యంగా మహిళా ప్రయాణికుల భద్రతను పెంపొందించే లక్ష్యంతో తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం.

# పవన్ జీ క్షమాపణలు చెప్పండి

-సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక



2

# జైలులో ఇమ్రాన్ ఖాన్ క్షేమం

-ప్రభుత్వ అనుమతితో జైలును సందర్శించిన సోదరి



2

(లాహోర్,డిసెంబర్ 2
పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతిచెందారంటూ వచ్చిన వదంతులకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన జైల్లో సురక్షితంగానే ఉన్నారని సోదరి ఉజ్మా ఖానుమ్ తెలిపారు. అయితే, మానసికంగా వేధిస్తున్నట్లు ఆరోపించారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించా లంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. దీంతో ఉజ్మాతో పాటు ఓ లాయర్ ఆయన్ని కలిసేందుకు జైలు అధికారులు మంగళవారం అనుమతించారు. కొన్నిరోజులుగా ఇమ్రాన్ మరణించారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వదంతులు వ్యాపించిన విషయం తెలిసిందే.



2

# మాజీ సీఎంకు ఊరట..

యడ్యూరప్పపై విచారణకు సుప్రీం బ్రేక్

# నిన్నటి నిర్లక్ష్యం... నేటి వైభవం

దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచుకోక, పాలకుల నిర్లక్ష్యానికి గురైన హుస్నాబాద్ నియోజకవర్గం ఇప్పుడు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఇక్కడికి విచ్చేసి, భారీగా కేటాయించిన నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో, హుస్నాబాద్ రూపురేఖలు మారిపోయేలా ప్రభుత్వం భారీ ఎత్తున నిధులను మంజూరు చేసింది. ఈ కేటాయింపులు నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాయి.

**నిధుల సునామీ:**

రోడ్ల నిర్మాణం, తాగునీటి ప్రాజెక్టులు, సాగునీటి వసతులు, విద్య, వైద్య రంగాల మెరుగుదల కోసం వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు నేడు పట్టాలెక్కనున్నాయి. గత పాలనలో మరుగునపడిన ఈ ప్రాంతం, నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నియోజకవర్గానికి విచ్చేయడం ద్వారా, మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని, ఊపుని ఇచ్చినట్లయింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగబోయే ఈ శంకుస్థాపన కార్యక్రమం, హుస్నాబాద్ అభివృద్ధికి నాంది పలకనుంది. "గతంలో మా ప్రాంతాన్ని ఎవరూ పట్టించుకోలేదు, కానీ ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి వల్ల సీఎం గారే స్వయంగా మా ఊరికి వచ్చి పనులు ప్రారంభిస్తున్నారు" అని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత పాలనలో అరకొరగానే నిధుల కేటాయింపు ,నామమాత్రపు నిధులు, నిర్లక్ష్యంకు గురైన హుస్నాబాద్ నియోజకవర్గం నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ హయాంలో భారీగా నిధులు కేటాయింపు అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది నేడు శంకుస్థాపనకు సీఎం వస్తున్న విషయంలో నిరాశ, అసంతృప్తికి గురైన నియోజకవర్గ ప్రజల్లో సంతోషం, కొత్త ఆశలు చిగురించాయి.

# సమానత్వపు మెరుపు

**మహిళా ప్రయాణికుల రక్షణ:**

రోజూ మెట్రో ద్వారా ప్రయాణించే దాదాపు 5 లక్షల మంది ప్రయాణికుల్లో సుమారు 30 శాతం మంది మహిళలే ఉన్నారు. వారి భద్రతను మెరుగుపరచడానికి, మరింత స్నేహపూర్వకమైన, సురక్షితమైన ప్రయాణ అనుభూతిని అందించడానికి ట్రాన్స్‌జెండర్ సిబ్బంది నియామకం దోహదపడుతుంది.

**సామాజిక సాధికారత :**

ఈ నియామకాలు ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు గౌరవప్రదమైన, స్థిరమైన ఉపాధిని కల్పిస్తాయి. తద్వారా వారు సమాజంలో ప్రధాన స్రవంతిలోకి రావడానికి, వివక్షను తగ్గించడానికి ఒక శక్తివంతమైన సామాజిక సందేశాన్ని అందిస్తాయి.మెట్రో రైలు సేవల్లో ప్రథమ శ్రేణి ప్రజా సేవారంగంలో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం, ప్రయాణికులకు మరింత భరోసానిస్తుంది.

**విధులు - బాధ్యతలు:**

మెట్రో భద్రతలో నూతన సిబ్బంది పాత్ర

ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న ఈ 20 మంది ట్రాన్స్‌జెండర్ సిబ్బంది మెట్రో స్టేషన్ల భద్రతా విభాగంలో కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

1. స్కానర్ కార్యకలాపాలు, ప్రయాణికుల లగేజీ తనిఖీలను పర్యవేక్షించడం.
2. స్టేట్-లెవెల్ భద్రత ,స్టేషన్ ప్రవేశ ద్వారాల వద్ద భద్రతా పర్యవేక్షణ.
3. కాన్కోర్స్ భద్రత టికెటింగ్, వేచి ఉండే ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షించడం.
4. ప్రయాణికులకు సహాయం,సమాచారం అందించడం, దిశానిర్దేశం చేయడంలో ప్రయాణికులకు తోడ్పాటునందించడం.
5. మహిళా కోచ్‌లలో భద్రత,మహిళలకు కేటాయించిన కోచ్‌లలో భద్రతను పర్యవేక్షించడం.

తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య కేవలం ఉపాధి కల్పన మాత్రమే కాదు, ఇది దేశంలోని ఇతర ప్రభుత్వ రవాణా సంస్థలకు సమ్మిళితత్వం మరియు సమాన అవకాశాల దిశగా ఒక ఆదర్శంగా నిలుస్తుంది. భద్రతను మెరుగుపరుస్తూనే, ఒక అణగారిన వర్గానికి గౌరవం మరియు సాధికారత కల్పించడం ద్వారా, హైదరాబాద్ మెట్రో రైల్ మరింత సురక్షితమైన, అందరినీ స్వాగతించే రవాణా వ్యవస్థగా మారుతుంది.

## పార్లమెంటులో విపక్షం

# రచ్చ రాజకీయం !

మంగళవారం 2-12-2025

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ..మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం..ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్దకాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైప పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్‌ఐఆర్ పక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢిల్లీ కాలుష్యంలో కలిసి పోయాయి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షాలకు అభ్యంతరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండింటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యంగా సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచరగణానికి ఇది కూడా తెలియకపోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయా లి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి, తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయడం లేదంటే..రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పుచేసినట్లుగా భావించాలా? చనిపోయిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచుమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్‌ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసాం..అని చెప్పుకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరోజే.. ఎస్‌ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉ న్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయడం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభుత్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్‌ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్‌ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. అయినా ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది. చర్చలు జరిగితే వారి వ్యవహారం కూడా బయట పడుతుంది. అయితే చర్చల కోసం సక్రమమైన పద్ధతిలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించనంత కాలం రచ్చ సాగుతూనే ఉంటుంది.

# మాజీ సీఎంకు ఊరట..

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (నవజ్యోతి దినపత్రిక):
కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత బీఎస్ యడ్యూరప్పకు సుప్రీం కోర్టు కీలక ఊరటనిచ్చింది. ఆయనపై నమోదు చేసిన పోక్సో కేసు విచారణను తాత్కాలికంగా నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ యడ్యూరప్ప అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ఫిర్యాదుదారునికి నోటీసులు పంపుతూ, కేసును తిరిగి హైకోర్టుకు పంపాలా? వద్దా? అనే అంశంపైనే విచారణ కొనసాగుతుందని స్పష్టంచేసింది.యడ్యూరప్ప తరపున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, "ఈ కేసులో ఎటువంటి ఘటన జరగలేదని చూపించే ముఖ్యమైన ఆధారాలను హైకోర్టు విస్మరించింది. రాజకీయ ప్రేరేపణతోనే ఈ ఫిర్యాదు నమోదైంది" అని వాదించారు. 2024 మార్చి 14న ఒక మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టంలోని పలు విభాగాల కింద కేసు నమోదు చేశారు. ఆమె తన 17 ఏళ్ల కుమార్తెను లైంగికంగా వేధించారని, ఆ విషయాన్ని కప్పిపుచ్చేందుకు డబ్బు ఇచ్చేందుకు ప్రయత్నించారని ఆరోపించింది. తర్వాత ట్రయల్ కోర్టు యడ్యూరప్పతో పాటు ముగ్గురిపై సాక్ష్యాలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారంటూ అభియోగాలు నమోదు చేసింది. అనంతరం హైకోర్టు ఆ కేసును పునఃపరిశీలనకు తగినట్లు ట్రయల్ కోర్టుకు పంపింది. అయితే, హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ మాజీ సీఎం సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ఈ రోజు సుప్రీం కోర్టు ఆయన విచారణపై స్టే విధించడంతో కేసులో కొత్త మలుపు తిరిగింది.

# అఖండ-2 టిక్కెట్ ధరల పెంపు

అమరావతి,డిసెంబర్ 2 :
బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అఖండ2: తాండవం' అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఈనెల 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'అఖండ2' టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.సింగిల్ స్క్రీన్‌లో రూ.75, మల్టీ ప్లెక్స్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) ధర పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించింది. డిసెంబరు 4న రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్యలో ప్రీమియర్‌కు కూడా అనుమతి లభించింది. ఈ టికెట్ ధరను రూ.600గా (జీఎస్టీతో కలిపి) నిర్ణయించారు. రోజుకు ఐదు షోలతో పాటు, పెంచిన ధరలు విడుదల తేదీ నుంచి 10 రోజుల పాటు అమల్లో ఉంటాయి.

# జైలులో ఇమ్రాన్ ఖాన్ క్షేమం

వీటన్నింటినీ అక్కడి ప్రభుత్వం ఖండించింది. అయినప్పటికీ.. ఆయన్ని చూపించాలని, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు వెల్లడించాలని మద్దతుదారులు డిమాండ్ చేశారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని కుటుంబ సభ్యులు కోరారు. అందుకు జైలు అధికారులు మంగళవారం వరకూ నిరాకరిస్తూ వచ్చారు. దీంతో ఇమ్రాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఇమ్రాన్‌ను కలిసేందుకు అధికారులు అనుమతించారు.

# విపక్ష పార్టీల ఫ్లోర్ లీడర్లతో స్పీకర్ ఓం బిర్లా కీలక సమావేశం

**- సభలు రెండు రోజులు గందరగోళంలోనే- ఓటర్ల జాబితాపై ఉభయసభల్లో ఆందోళనలు**

**- పరిస్థితిని చక్కదిద్దేందుకు స్పీకర్ ప్రయత్నాలు**

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 2 (
పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తొలి రెండు రోజులు ఏ ఒక్క అంశంపైనా చర్చ లేకుండానే గందరగోళం మధ్య ముగిశాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ ఉభయసభల సభ్యులు సతతంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. ప్రభుత్వానికి మరోవైపు వందేమాతరం అంశంపై చర్చ చేపట్టాలనే ఆసక్తి ఉండగా.. ప్రతిపక్షాలు మాత్రం ప్రత్యేక గుర్తింపు రిజిస్టర్ (ఎస్ఐఆర్) పై చర్చ తప్ప మరేమీ ముందుకు సాగదని స్పష్టంచేశాయి. మంగళవారం కూడా ఇదే ఉద్రిక్తత కొనసాగడంతో లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో శీతాకాల సమావేశాలు సజావుగా సాగుతాయన్న ఆశలు మసకబారాయి. గందరగోళం ఆగే సూచనలు కనిపించకపోవడంతో స్పీకర్ బిర్లా ప్రత్యక్ష చర్యలకు దిగారు. ఉభయసభలలో సమన్వయం కరువవడం, చర్చలు నిలిచిపోవడం, ప్రజా సమస్యలు పక్కకు పడిపోవడం వంటి పరిణామాలను దృష్టిలో పెట్టుకొని స్పీకర్ విపక్ష పార్టీల శాసనసభాపక్ష నేతలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం పార్లమెంట్ హౌస్‌లోని స్పీకర్ చాంబర్‌లోనే జరుగనుందని సమాచారం. సభలు కనీసం పనిచేసేలా ఏకాభిప్రాయం సాధించేందుకు, ఉద్దేశపూర్వక అడ్డంకులను తొలగించేందుకు, సర్వపక్షాల మధ్య సమన్వయం పెంచేందుకు ఈ చర్చ కీలకమవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది

# పార్లమెంటులో సర్ ఆందోళనలు


న్యూఢిల్లీ,డిసెంబర్ 2(ఆర్ఎన్ఎ): ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనకు దిగడంతో పార్లమెంట్ ఉభయసభలు దద్ధరిల్లాయి. ఓట్ చోరీ, గద్ది చోరీ అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు చేశారు. ఫలితంగా ఉభయసభల్లో గందరగోళం నెలకొన్నది. లోక్‌సభ ను కంట్రోల్ పెట్టేందుకు స్పీకర్ ఓంబిర్లా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో స్పీకర్ ముందుగా సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో మధ్యాహ్నం 2 గంటల వరకు సభ వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ పునఃప్రారంభ మైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు. గందరగోళం కొనసాగింది. దాంతో స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేశారు. అంతకుముందు ప్రతిపక్ష సభ్యులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి ఓట్లు దోచిపెట్టే పని చేస్తున్నదని విమర్శించారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో కృష్ణ గురుస్వామికి ఘన సన్మానం

-శరణం అంటే మరణం లేని మంత్రమే అయ్యప్ప- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

-మొదటి సారి మాల ధరించినపుడు పసిన కష్టం మాదాసు కృష్ణ భక్తికి తొలి మెట్టు -అయ్యప్ప దీక్షకు మరో పేరు మాదాసు కృష్ణ

అక్షర విజేత గజ్వేల్ :
చన్నీటి స్నానం కఠోర దీక్ష అదే అయ్యప్ప దీక్ష. శరణం అంటే మరణం లేదు అన్న అయ్యప్ప నామాన్ని శరణు ఘోశల మధ్య మాలధారణ భక్తులు స్వామి సేవలో తరిస్తున్నారు. 18వ సారీ మాల పూర్తి చేసుకొని ఎవరైతే నా దగ్గరకు వస్తరో వారికి ముక్తిని ప్రసాదిస్తానన్న అయ్యప్ప స్వామి. అలాంటి కఠోర దీక్షను పూర్తి చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తుడు మాదాసు కృష్ణ. వారి అపారమైన భక్తికి మెచ్చి వారి భక్తిని కొనియాడి వారిని మంగళవారం నాడు ఘనంగా సన్మానించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంత కష్టం వచ్చినా భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదని నేడు మాదాసు కృష్ణ నిరూపించారన్నారు. అయ్యప్ప మాల ధరించాలన్న ఆరాటం ఎంత ఉన్నా ఆర్థిక బలం లేకపోయినా కూడా మాదాసు కృష్ణ లో మాల వేసుకోవాలనే బలమైన కోరిక ఉండేదన్నారు. ఇతరుల దగ్గర డబ్బులు అడిగి మరీ మొదట అయ్యప్ప దీక్షను స్వీకరించారు. పైసా లేకపోయినా నాకు పరమాత్ముని అనుగ్రహం కావాలాన్న నిష్కలమైన భక్తి నాడు మాదాసు కృష్ణలో కలిగిందన్నారు. అదే అతని



భక్తికి మొదటి మెట్టు అయ్యిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు క్రమం తప్పకుండ అయ్యప్ప దీక్షను స్వీకరిస్తూ ఆధ్యాత్మికంగా గురు స్వామిగా ఎదిగి నేడు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారు. ఒకటోవ మెట్టు నుండి నేడు ఎంతో కఠోర దీక్షతో 18వ మెట్టుకు చేరుకోవడం అయన భక్తికి నిదర్శనం అన్నారు. 18వ సారీ అయ్యప్పమాల పూర్తిచేసి నా దగ్గరకు వస్తారో వారికి నేను ముక్తిని ప్రసాదిస్తానన్న అయ్యప్ప. 18వ మాల నారికేల స్వామి అని అష్టసిద్దులు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాసు గురుస్వామి, బొగ్గుల సురేష్ గురుస్వామి పాల్గొన్నారు.

# జనరల్ స్థానాలలో బీసీలను నిలబెట్టి గెలిపించుకోవాలి.

## ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎలక్షన్ లలో రెఫరండం బీసీ వర్సెస్ రెడ్డి కి మాత్రమే ఇది గుర్తుపెట్టుకుని మన బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అందరు ఐక్యంగా ఉండాలి. జనరల్ స్థానాలలో మనవాళ్ళ నిలబెట్టి గెలిపించుకోవాలి మన సత్తా నిరూపించలి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నల్లగొండ జిల్లాలో ఒక మహిళ మామిడి నాగలక్ష్మి అనే బిసి అభ్యర్థి నామినేషన్ వేయడానికి వెళ్తే తన భర్తను కిడ్నాప్ చేసి నోట్లో ఉచ్చ పోసి దారుణంగా కొట్టి చంపుతామని బెదిరించడం ఎంతవరకు సమంజసం, ఈ రౌడీయిజం మాపైనే చూపాలా మేము చూస్తూ ఊరుకుంటాం అనుకుంటున్నారా వెంటనే వీరిపై కేసు నమోదు చేసి విచారణ జరిపించాలి. తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఐక్యత రోజురోజుకు బల పడుతుండడంతో సర్పంచ్ ఎలక్షన్లలో జనరల్ స్థానాలలో బీసీలను నిలబెట్టి గెలిపించాలి. బీసీల సత్తా ఏంటో చాటలి. ఇప్పుడున్న అవకాశాన్ని మనము చాలా జాగ్రత్తగా నిలబెట్టుకోవాలి. ఈ అవకాశం మనం పోగొట్టుకుంటే వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి కౌన్సిలర్లు, చైర్మన్లు ఎలక్షన్లకు ఈ రెడ్డిలు మనకు ఇప్పుడున్న పదిహేడు శాతాన్ని కూడా తగ్గించే అవకాశాలున్నాయి. కాబట్టి ఈ ఎలక్షన్ రెఫరండం రెడ్డి వర్సెస్ బడుగు బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దీన్ని చాలా జాగ్రత్తగా మనం నిలబెట్టుకోవాలి. మన బలం బీసీ, ఎస్సి, మైనారిటీ, ఎస్టీ మన ఆయుధం అనేది ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా చూయించుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయంగా అనగదొక్కుతే బీసీలు లేవకుండావుతారు ఇక మాదే రాజ్యం మేమే నియంతలం అనే విధంగా రెడ్డిలు రెచ్చిపోతారు. కాబట్టి ప్రతి ఒక్కరం చేయి చేయి కలుపుదాం మన



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ప్రజలను చైతన్య పరిచి ఈ సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎలక్షన్ లో జనరల్ స్థానాలలో పూర్తి మెజార్టీ బడుగు బలహీన వర్గాలదే అని చూపించుకుందాం. మన అభ్యర్థుల గెలవాలి దానికి ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు సాగాలి. రెడ్డిలు నోట్ల కట్టలు, మందు చూపించి మన వాళ్లను నోట్ల కట్టలులకు మందు బాటిల్ ఇచ్చి ప్రలోభాలకు గురిచేసి ఓట్లు లాక్కోవడానికి ప్రయత్నం చేస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరు వాడికి బలుపు ఉంటుంది, డబ్బు ఉంటుంది కాబట్టి అన్నీ తీసుకోవాలి. వద్దంటే ఇంకో రకంగా మారుస్తారు. కాబట్టి వాళ్లు ఏమిచ్చినా తీసుకొని మనము సరైన అభ్యర్థి బీసీ, ఎస్టీ, మైనార్టీ, ఎస్సీలకు, మాత్రమే ఓట్లు వేసుకొని గెలిపించుకోవాలి. మనమేందో కేంద్రానికి ప్రభుత్వానికి రాష్ట్రానికి ప్రభుత్వానికి తెలియజేయాలి. అప్పుడే మనం విజయం సాధించిన వాళ్ళం అవుతాం. కేంద్రంలో బీసీ ప్రధానమంత్రి ఉన్నాడు మరి మన బీసీల బిల్లును ఎందుకు పార్లమెంట్లో పెట్టి పాస్ చేయడం లేదు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ 8 మంది ఎంపీలు ఉన్నాడు మరి వీళ్ళు ఏం చేస్తున్నారు కేంద్రంలో పార్లమెంట్ లో ఎందుకు పెట్టడం లేదని అడగడం లేదు ఓట్లు వచ్చేసరికి అందరూ కావాలి న్యాయపరంగా పోరాడితే వాళ్లకు మనపై కనికరం కూడా ఉండదుఅని తాళ్లపల్లి కృష్ణ కాంగ్రెస్ పార్టీ లీడర్ తెలిపారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల 2వ జాబితా ప్రకటన.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వివిద గ్రామాలకు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల రెండవ జాబితాను 26 మంది అభ్యర్థులతో నియోజక వర్గ ఇన్ ఛార్జి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రకటించారు. మిగిలిన అభ్యర్థులను బుధవారం ఉదయం ప్రకటిస్తామని తెలిపారు.

అబ్దుల్లాపూర్ మెట్ మండలం.
1. బండరావిరాల -కందికంటి విజయకుమార్
2. బలిజగూడ - తంగడిపల్లి రాణి వెంకటేశ్
3. బాటసింగారం - యెర్రవెల్లి గౌరీశంకర్
4. లష్కర్ గూడ - సీక సాయికుమార్ గౌడ్

ఇబ్రహీంపట్నం మండలం.
5. ఉప్పరిగూడ - బోసుపల్లి శ్రీవాణి నందకుమార్
6. ?పోల్కంపల్లి - పూల శ్రీనివాస్ ముదిరాజ్
7. ?నెర్రెపల్లి - బొడ్డు లక్ష్మి శ్రీకాంత్ రెడ్డి
8. ?నాగన్ పల్లి - దుర్గని సమీనా రాజు

యాచారం మండలం.
9. చౌదర్ పల్లి - జుట్టు శ్రీశైలం
10. ?కొత్తపల్లి - చిక్కుడు స్వాతినా గుండాలు
11. ?మల్కీజ్ గూడెం - దేరంగుల శంకర్
12. ?నల్లవెల్లి - జాటోత్ లచ్చిరాం నాయక్
13. ?నానక్ నగర్ - సంగెం కవిత మహేందర్
14. ?తక్కల్లపల్లి - కొండోజు భవాని భూషణ్
15. ?తక్కల్లపల్లి తండా - రమావత్ కౌసల్య అంతిరామ్ నాయక్
16. తాడిపర్తి - బైకని జయమ్మ జంగయ్య యాదవ్
17. యాచారం - చందూరి మౌనిక జయరాజ్

మంచాల మండలం.
18. మంచాల - గడ్డం పుష్పలత మైసయ్య
19. ?నోముల - బత్తుల శృతి కరుణాకర్ రెడ్డి
20. ?సత్యంతండా - కొర్ర సాగర్ నాయక్
21. ?చీదేడ్ - పంతం నవనీత వెంకటయ్య యాదవ్
22. ?దాద్ పల్లి - నెనావత్ శాంతి రాజు నాయక్



23. ?పటేల్ చెరువు తండా - మెగావత్ నిఖిత గణేష్ నాయక్
24. తిప్పాయిగూడ - వొట్టి జంగమ్మ మల్లేష్ యాదవ్

# ప్రచారంలో చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

## గ్రామపంచాయతీ ఎన్నికల నిబంధనలపై అభ్యర్థులకు ఎస్ఐ దామోదర్ సూచనలు





అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని గ్రామపంచాయతీల్లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో, సర్పంచ్ మరియు వార్డు మెంబర్ పదవులకు నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులతో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ దామోదర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళి, నామినేషన్ ప్రక్రియ, ఆచరణ నియమాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి ఆయన వివరంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడటం అందరి బాధ్యత అని ఎస్ఐ దామోదర్ తెలిపారు. అభ్యర్థులు పరస్పరం గౌరవంగా వ్యవహరించాలని, ప్రచారంలో చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అవగాహనతో, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని ఆయన కోరారు. వారితోపాటు ఏఎస్ఐ రవీందర్ పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# మాజీ డీసీసీ అధ్యక్షునికి మర్యాదపూర్వక పలకరింపు...



అక్షరవిజేత మామడ: ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లి స్వదేశానికి తిరిగివచ్చిన నిర్మల్ జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావుని నిర్మల్ జిల్లా రేషన్ డీలర్ల తరపున ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా తో పాటు పాటిల్ ప్రకాష్ రెడ్డి మంగళవారం రోజున ఆయన నివాసానికి వెళ్ళి పలకరించి క్షేమ సమాచారం తెలుసుకుని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందించారు. పలు విషయాలపై చర్చించి రావడం జరిగింది.

# కేంద్ర మంత్రి నడ్డాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అర్వింద్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఆరోగ్య,రసాయన,ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ఎంపీ అర్వింద్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని నడ్డా కార్యాలయంలో సహచర పార్లమెంటు సభ్యులు డీకే అరుణ, రఘునందన్ రావు, గోడం నగేష్ లతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రెండ్రోజుల పాటు నవీపేట్ ప్రధాన రైల్వే గేట్ సివేత

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మరమ్మతులు కొనసాగుతున్న దృష్ట్యా నవీపేట వద్ద గల 188 నెంబర్ లెవెల్ క్రాసింగ్ రైల్వే గేటును డిసెంబర్ 3,4వ తేదీలలో మూసి ఉంచడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బి.శ్రీనివాస్ తెలిపారు. మరమ్మత్తులు, డబ్లింగ్ పనులు చేపట్టాల్సిన కారణంగా ఈ నెల 3 ఉదయం 6 గంటల నుండి ఆ మరుసటి రోజు అయిన 4వ తేదీ సాయంత్రం 6గంటల వరకు రైల్వే గేటు మూసి ఉంచబడుతుందని అన్నారు. 4వ తేదీన సాయంత్రం 6 గంటల అనంతరం రైల్వే గేటును



తెరుస్తామని, రాకపోకలు యధావిధిగా పునరుద్ధరించబడతాయని తెలిపారు. ప్రయాణికులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి మరో రెండు రోజుల పాటు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు జరపాలని సూచించారు. నిజామాబాద్-బాసర మార్గంలో ప్రయాణించాల్సిన ద్విచక్ర వాహనదారులు కమలాపూర్ మహంతం,మొకనపల్లి,గుండారం మీదుగా, ఇతర వాహనదారులు కల్యాపూర్, సాటాపూర్, తడ్బిలోలి, ఫకీరాబాద్ మీదుగా రాకపోకలు సాగించాలని సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బీ.శ్రీనివాస్ కోరారు.




# న్యాయం కోసం డిపో ముందు బైఠాయింపు.

**ప్రమాదంలో గాయపడిన సాయి కృష్ణకి న్యాయం చేయాలి.**

**బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల కుడిచేయి తీయవలసిన పరిస్థితి.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
హయత్ నగర్ బస్సు డిపో - 2 కి సంబంధించిన బస్సు సాయి కృష్ణ (19) కుడిచేయి పైనుంచి వెళ్లిన బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల కుడిచేయి తీయవలసి వచ్చిందని హయత్ నగర్ 2 బస్సు డిపో ముందు ధర్నా నిర్వహించిన బాధితులు. గత నెల 27 వ తేదీన వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని పిస్తా హౌస్ ముందు ఈ ఘటన చోటు చేసుకుంది. అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదంటూ బస్సు డిపో ముందు ధర్నా నిర్వహించారు. వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఆ కేసు కొట్టేస్తామని ఎస్సై చెప్పాడని బాధితులు నేరుగానే ఆరోపణ చేస్తున్నారు. ప్రమాదంలో గాయపడిన సాయి కృష్ణకి మూడు మేజర్ శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉంటుందని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రులు ఆయన పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై అధికారులు స్పందించిన తీరు మరింత బాధకు గురి చేస్తుందని సాయి కృష్ణ తల్లిదండ్రులు అభిప్రాయం చేస్తున్నారు.

# ప్రభుత్వ అయ్యప్ప దీక్షాపరుల పట్ల వివక్ష తగదు

**-చేపూరి సత్యనారాయణ**

అక్షర విజేత, చొప్పదండి



తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సెక్యులరిజం అనే పదానికి అసలైన అర్థం ఒక మతానికి ఒక న్యాయం, మరొక మతానికి మరోక న్యాయం అని కొత్తగా విడుదల చేసిన ఈ రెండు జీ.వో లను చూస్తేనే అర్థం అవుతుందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో మొదటిది రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ముస్లిం ఉద్యోగులందరికి పవిత్ర రంజాన్ నెల మొత్తం ప్రతి రోజు సాయంత్రం 4 గంటలకి ఇంటికి వెళ్లే వెసులుబాటు కల్పించి ప్రార్ధనలు చేసుకోవడానికి ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపింది. హిందువులు పవిత్రంగా అయ్యప్ప మాలలు వేసుకుంటే నల్ల బట్టలు వేసుకోవాలి, చెప్పులు వేయరాదు, గడ్డం తీయరాదు. కానీ ఈ ప్రభుత్వం హిందూ పండగలు, దీక్షలకు మాత్రం ఏలాంటి వెసులుబాటు కల్పించకపోగా రెండవ ఉత్తర్వులో అయ్యప్ప మాల వేసుకునే పోలీసు ఉద్యోగులు డ్యూటీ లో ఉన్నపుడు నల్ల బట్టలు వేసుకోరాదని, గడ్డం పెంచరాదని, చెప్పులు లేకుండా ఉండరాదని, ఒకవేళ పోలిస్ సిబ్బంది దీక్ష తీసుకోవాలంటే మాత్రం వారు ఖచ్చితంగా సెలవు పెట్టాలని నిబంధనలు విధించడం విడ్డురంగా ఉందన్నారు.
ఒక మతం వారికి ప్రతిరోజు ముందుగా ఇంటికి వెళ్ళే అవకాశం, మరోక మతం వారైన ప్రజలను రక్షించే పోలీసులకు ఏలాంటి వెసలుబాటు లేకపోగా వారి సొంత సెలవులే వాడుకోవాలని ఉత్తర్యులు ఇవ్వడం సరికాదన్నారు.
ఈ రెండు ఉత్తర్వులను చూస్తే కాంగ్రెస్ సెక్యూలరిజం ఎంటో అర్థమవుతుందని, ఇలా హిందువుల పట్ల, మాల వేసుకున్న హిందు ఉద్యోగుల పట్ల వివక్ష తగదని, ఇకనైన పవిత్ర అయ్యప్ప మండల దీక్షా పరులకు ప్రభుత్వమే అన్నీవిదాలా వెసులుబాట్లు కల్పించి అయ్యప్పస్వామి దర్శనానికి సెలవులు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజలే నా బలం

**- ప్రజల ఆశీస్సులతో మిద్దెల రాజిరెడ్డి నామినేషన్**

జోగిపేట్
ఆందోల్ మండలం నేరేడు గుంట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మిద్దెల రాజిరెడ్డి నేరేడు గుంట గ్రామపంచాయతీ ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేసినారు మిద్దెల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి 40 ఏళ్లుగా పని చేస్తూన్నాను అన్నారు. అందుకు పార్టీ గుర్తించి ఈ అవకాశం సర్పంచ్ గా అర్హునిగా గ్రామ ప్రజలు నాపై నమ్మకం ఉండడంతో నామినేషన్ వేయడం జరిగిందని బ్యాండు చప్పుళ్ల మధ్య అభిమానుల అండదండతో గ్రామ దేవతలకు కొబ్బరికాయలు కొట్టుకుంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గల్లి గల్లి లో తిరుగుకుంటూ 40 ఏళ్లుగా గ్రామానికి ఎంతో సేవ చేశానని ఇకపై కూడా నాపై నమ్మకంతో నన్ను గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్ గాలి రెడ్డి శంకర్ కృష్ణ బోయిని శంకర్ వార్డు మెంబర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్





అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలంలో మల్యాల మేజర్ గ్రామపంచాయతీ ముత్యంపేట క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను మంగళవారం ఎన్నికల అబ్జర్వర్ రమేశ్, డిపిఓ డిఆర్డిఓ రఘువరన్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని, దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని తెలిపారు. ఎంపీడీవో స్వాతి ఎంపీ ఓ ఆమని ఈవో శ్రీకాంత్ మరియు సంబంధిత అధికారులు సిబ్బంది ఉన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల నిర్వాకంతో విద్యార్థుల పరీక్ష మిస్

**-డీసీపీకి ఫిర్యాదు చేసిన పాలిటెక్నిక్ విద్యార్థులు**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ట్రాఫిక్ పోలీసుల నిర్వాకం కారణంగా పాలిటెక్నిక్ విద్యార్థులు పరీక్షలు రాయలేకపోయారు. త్రిబుల్ రైడింగ్ కారణంతో బైక్ ను నిలిపిన ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులను వదలకుండా నిలుపుదల చేయడంతో సమయం మించిపోయి పరీక్షకు హాజరుకాలేని పరిస్థితి నెలకొన్న ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగింది. బోధన్ మండలం కొప్పర్గకు చెందిన షేక్ రెహాన్, మహమ్మద్ ఉజఫ్, షేక్ అబ్రార్ లు పాలిటెక్నిక్ చదువుతున్నారు. మంగళవారం ఆర్సీఎస్ పరీక్షల కోసం బైక్ పై నిజామాబాద్ నగర శివారులోని దాస్ నగర్ లో గల వీఆర్ సీకి వెళ్తున్నారు. మంగళవారం ఉదయం నగర శివారులోని అర్సపల్లి నాలేడ్జి పార్కు స్కూల్ వద్ద ట్రాఫిక్ పోలీసులు త్రిబుల్ రైడింగ్ వెళ్తున్నారని నిలిపివేశారు. వాహనంతో పాటు విద్యార్థులను అక్కడే నిలబెట్టడంతో పరీక్ష సమయం దాటిపోతుందని, తమను వదిలేయాలని విద్యార్థులను మొరపెట్టుకున్నారు. పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను చూపెట్టిన వదలకుండా అక్కడే ఉంచడంతో వారు పరీక్ష సమయానికి కాలేజికి చేరలేని పరిస్థితి నెలకొంది. దానితో ఈ విషయంపై అధికారులు బైక్ ను సీజ్ చేసి ఫైన్ వేసిన సరిపోయేదని, విద్యార్థులను పరీక్ష రాయకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాధితులు ఈ విషయంపై పోలీసు బాస్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో డీసీపీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.




# ట్రైనీ ఎఫ్ బి ఓ ల అటవీ చెరువుల సందర్శన...



అక్షరవిజేత మామడ:మండల పరిధిలోని దిమ్మదుర్తి,నల్దుర్తి గ్రామాల అడవి సమీపం లోని తుర్కం చెరువు, వెంగోని చెరువులను నలభైమంది శిక్షణ ఎఫ్ బి ఓ లు సందర్శించి అక్కడ గల వివిధ రకాల చెట్ల యొక్క గుర్తింపు లక్షణాలను మరియు శాస్త్రీయ నామాలను తెలుసుకున్నారు. వెంగన్న చెరువులో కి వచ్చే ఎనభై ఎనిమిది జాతుల పక్షుల వివరాలను తెలుసుకున్నారు, ఎకో టూరిజం యొక్క ఆవశ్యకతను తెలుసుకున్నారు. అటవీ పరిసర అందాలను తమ కెమెరాల్లో బంధించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అటవీ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ కుమార్, ఎఫ్ ఆర్ వో శ్రీనివాసరావు, ఎఫ్ ఎస్ ఓ శ్రీనివాస్ ఎఫ్బి ఓలు సరిత,లక్ష్మీనారాయణ రాజు తదితరులున్నారు.

# నాగారం డంపింగ్ యార్డును సందర్శించిన ఎమ్మెల్యేధన్ పాల్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఇందూర్ అర్బన్ అసెంబ్లీ పరిధిలోని నాగారం డంపింగ్ యార్డ్‌ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మంగళవార సందర్శించారు.. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం,ఈ డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు బయో-మైనింగ్ ద్వారా శుభ్రపరిచే పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన చెత్త వల్ల పరిసరాలకు చాలా సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ చెత్తను తొలగించడానికి బయో-మైనింగ్ పద్ధతి ఉపయోగిస్తున్నారన్నారు. దీనివల్ల పాత చెత్తను వేరు చేసి, శుభ్రపరచి, భూమిని తిరిగి ఉపయోగించుకునేలా చేస్తారని తెలిపారు. మొదట చెత్తపై ప్రత్యేక ద్రావణం పిచికారీ చేసి వాసనలు తగ్గిస్తారని, తర్వాత ట్రమ్మెల్ యంత్రం ద్వారా చెత్తను మూడు భాగాలుగా వేరు చేస్తారని తెలిపారు. ఎరువుగా ఉపయోగించే భాగం,కట్టడ పనులకు పనికొచ్చే భాగం, ఫ్యాక్టరీల కోసం ఇంధనంగా ఉపయోగించే ఆరీఎఫ్,మొత్తం 3,51,500 మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేసే ప్రక్రియ త్వరలోనే పూర్తి అవుతుందని అధికారులు వివరించారు. ప్రస్తుతం 2 మిషిన్లు పనిచేస్తుండగా, అదనంగా మరో 2 మిషిన్లు అవసరం పడతాయి అవి త్వరలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ చర్యలతో ప్రాంతం శుభ్రపడి, నాగారం డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు.

# ఘనంగా కెఎంఎస్ కన్వెన్షన్స్ అండ్ రిసార్ట్స్ ప్రారంభోత్సవం.

**అయ్యప్ప స్వామి మహా పడిపూజలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ల కుమారుడు కొత్త కుర్మ యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వామి పడిపూజను నిర్వహించి, కె.ఎం.ఎస్ కన్వెన్షన్స్ అండ్ రిసార్ట్స్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈ.శేఖర్ గౌడ్, ఆదిభట్ల మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు దండం రామ్ రెడ్డి, కోరే జంగయ్య, కొషిగా ఐలయ్య, అయ్యప్ప స్వాములు ఇతర నాయకులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

(జగిత్యాల బ్యూరో): జగిత్యాల పట్టణం అర్బన్ హౌసింగ్ కాలనిలో 37 మంది వాటర్ మెన్ లు ఉన్నా నీటి సమస్య వస్తుందని ప్రజలకు నీటి సరఫరా లో సమస్య లేకుండా వాటర్ మెన్ లను అధికారులు పర్యవేక్షించాలి., అమృత్ 2.0 కార్యక్రమంలో నిధులు ఉన్నాయని నిధులు వెచ్చించి తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి., వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ పై ఆధారపడకుండా,తాగు నీటికి శాశ్వత ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని,నీటి సరఫరా కు మోటార్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ధర్మసముద్రం ,%వాఖచీ=% వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ ల పనులు శరవేగంగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు., అర్బన్ హౌసింగ్ కాలని లో ప్రజలకు



మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా వాణిజ్య సముదాయాలు (వెండింగ్ జోన్) ఏర్పాటుకు స్థల పరిశీలన చేపట్టాలని అధికారులకు సూచించారు., పట్టణం హరిత హారం లో భాగంగా నాటిన మొక్కల సంరక్షణ కు చర్యలు తీసుకోవాలని మొక్కలు లేని దగ్గర మొక్కలను నాటాలని అన్నారు., జగిత్యాల పట్టణంలో భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని లేవుట్ ప్రకారం సెట్ బాక్ తీసుకొని ఇంటి,వాణిజ్య సముదాయాలు నిర్మించే విధంగా కట్టుదిట్ట చర్యలు



తీసుకోవాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, ఆనంద్, శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ లు చాంద్ పాషా,కొలగాని సత్యం,దుమాల రాజ్ కుమార్, శ్రీకర్ లు అనిల్,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3 నుండి మూడవ విడత నామినేషన్ల స్వీకరణ

**- అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య**

సంగారెడ్డి, డిసెంబర్ 02 గ్రామ పంచాయతీ మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మొదటి, రెండవ విడతలలో 17 మండలాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ సజావుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు మూడవ విడతగా
కల్హేర్, కంగ్టి ,మనూరు, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల పరిధిలోని 234 గ్రామ పంచాయతీలు,1960 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగు తుందన్నారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చునితెలిపారు.
డిసెంబర్ 05 చివరి తేదీ అని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాఫీగా జరిగేలా అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు

# ఆస్పత్రిలో చేరిన జర్నలిస్టు మహమ్మద్ అలీని పరామర్శించిన మహమ్మద్ ముజాహిద్...

(జగిత్యాల జిల్లా బ్యూరో)
గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మైనారిటీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, ప్రజాపక్షం రిపోర్టర్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మహమ్మద్ అలీ నీ ఈ రోజు సమాజ్ వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ పరామర్శించారు.
ఆస్పత్రికి వెళ్లి మహమ్మద్ అలీ ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి వివరంగా తెలుసుకున్నారు.
మహమ్మద్ ముజాహిద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్యం కోసం భద్రతను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా చూడాలని కోరారు. అలీ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని చెప్పారు. మీడియా వర్గాలు సమాజానికి చేస్తున్న సేవలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ టైగర్ అలీ నవాబ్ కూడా స్పందించారు. కోరుట్ల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ముక్కర చంద్రశేఖర్‌కు ఫోన్ ద్వారా పరిస్థితిని తెలియజేశారు. అదేవిధంగా మైనారిటీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహమ్మద్ చాంద్ పాషాకి సమాచారం అందించగా, చాంద్ పాషా వెంటనే ఆస్పత్రికి వచ్చి



మహమ్మద్ అలీని పరామర్శించారు. మహమ్మద్ అలీ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని జర్నలిస్టు వర్గాలు, ప్రజా ప్రతినిధులు ఆకాంక్షించారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా.

**-టిటిఎస్ అంతర్గా సర్పంచ్ అభ్యర్థి ఆలకుంట మల్లేష్**



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్, 2
టీటీఎస్ అంతర్గాం సర్పంచ్ అభ్యర్థిగా ఆలకుంట మల్లేష్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీగా మహిళలు యువతీ యువకులు కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం నామినేషన్ పత్రాలు సమర్పించారు. మీడియాతో మాట్లాడిన మల్లేష్ మన గ్రామ అభివృద్ధే నా ధ్యేయం. ప్రజల ఆశలను నెరవేర్చేలా, పారదర్శక పాలన అందించేలా కృషి చేస్తా. నీటిపారుదల, రోడ్లు, విద్య, ఉద్యోగావకాశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం నా సంకల్పం అన్నారు. నామినేషన్ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై మల్లేష్‌కు మద్దతు తెలిపారు.

# ఆదర్శనగర్‌లో 30 ఏళ్ల మురుగు సమస్యపై కమిషనర్ పరిశీలన

**- బస్తీ ప్రాంతాల్లో మురుగు నీరు ఇళ్లలోకి చేరుతోందన్న ఫిర్యాదుల పరిశీలన**
**- హుస్సేన్‌సాగర్ నాలా వరకు పరిష్కారం చేపడతామని హామీ**
**- వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశం**

హైదరాబాద్, డిసెంబర్ 2
హిమాయత్‌నగర్, ఆదర్శనగర్ బస్తీ పరిసరాల్లో మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న మురుగు నీటి సమస్యను హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మురుగు నీరు సాఫీగా వెళ్లకపోవడం, ఇళ్లలోకి పోటెత్తడం, బోరు బావుల్లోకి చేరి తాగునీరు కలుషితం కావడం వంటి సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఆయన పరిశీలించారు. ప్రాంతానికి దగ్గరలోనే హుస్సేన్‌సాగర్ నాలా ఉన్నప్పటికీ, వర్షాకాలంలో వరదనీరు కూడా కలిసి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని గుర్తించారు. ఈ పర్యటనలో హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహలక్ష్మి రామన్‌గౌడ్ ప్రాంత సమస్యను కమిషనర్‌కు వివరించారు. "పై ప్రాంతాల నుంచి వచ్చే మురుగు, వరదనీరు మాపై భారంగా పడుతోంది. ముప్పై ఏళు ్లగా ఇదే పరిస్థితి" అని బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదులను విన్న కమిషనర్, సమస్యను బస్తీ వరకే కాదు, హుస్సేన్‌సాగర్ నాలా వరకు పూర్తి స్థాయిలో పరిష్కరించే పనులు చేపడతామని హామీ



ఇవ్వడంతో స్థానికుల్లో ఊరట నెలకొంది. వెంటనే పనులు ప్రారంభించండి, మురుగు, వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించి, వెంటనే పనులు ప్రారంభించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కొన్ని పైపులైన్లు దెబ్బతిన్నాయని, వాటిని మార్చితే ప్రారంభ సమస్యలు పరిష్కారమవుతాయని స్థానిక జలమండలి అధికారులు వివరించారు. వర్షాల సమయంలో వచ్చే నీటి ప్రవాహాన్ని అంచనా వేసి, పెద్ద పరిమాణం గల పైపులతో నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. "నివాసాలు పెరుగుతున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేయాలి. వర్షాకాలం



ముగిసింది కాబట్టి ఆలస్యం చేయాల్సిన పనిలేదు" అని కమిషనర్ స్పష్టం చేశారు.
అదేవిధంగా, హుస్సేన్‌సాగర్ రిటైనింగ్ వాల్ దెబ్బతిన్న భాగాన్ని పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మొత్తం సమస్య పరిష్కారం కోసం వివిధ శాఖల పరస్పర సమన్వయం అవసరమని చెప్పారు. ఈ పర్యటనలో హైడ్రా డీఎఫ్‌వో యజ్ఞనారాయణ, జలమండలి డీజీఎం కృష్ణయ్య, జీహెచ్‌ఎంసీ డీఈ ప్రవీణ్‌కుమార్, హైడ్రా ఎస్‌ఎఫ్‌వోలు పి. దత్తు, సీహెచ్. శ్రీనివాస్ తదితర అధికారులు కమిషనర్‌తో కలిసి పాల్గొన్నారు.

# నేడు కాధ్లూ ర్ గ్రామంలో కుస్తీ పోటీలు

టేక్మాల్, డిసెంబర్ 2 (
మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని కాద్లూరు గ్రామంలో ఈరోజు కుస్తీ పోటీలు నిర్వహించనున్నారు గ్రామ పెద్దల సమక్షంలో కుస్తీ పోటీలు నిర్వహిస్తారు కావున వివిధ గ్రామాల నుండి జిల్లాల నుండి వచ్చేవారు మధ్యాహ్నం 12 గంటల వరకు కాధ్లూర్ గ్రామానికి చేరుకోగలరని గ్రామస్తులు కోరారు ఫస్టు కుస్తీ కొబ్బరికాయల నుండి పది తులాల వెండి కడెం వరకు కుస్తీ పోటీలు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు లాస్ట్ రెండు కుస్తీలు పట్టి గెలుపొందిన వారికి పది తులాల వెండి కడెం బహుమతిగా అందిస్తామని కాధ్లూర్ గ్రామస్తులు తెలిపారు





# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

**-ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి, డిసెంబర్ 2 (
శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ లోని కుడి కుంట చెరువు అలుగు నుండి ప్రభు పాద లే ఔట్ వరకు రూ. 3 కోట్ల 96 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే బాక్స్ డ్రైన్ (వరద నీటి కాల్వ) నిర్మాణం పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఇరిగేషన్ మరియు జలమండలి అధికారుల తో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్
ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం కుడి కుంట చెరువు అలుగు నుండి ప్రభు పాద లే ఔట్ వరకు రూ. 3 కోట్ల 96 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించడం జరిగినది అని, వరద ముంపు నుండి కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని పిఎసి చైర్మెన్ తెలిపారు
ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈ ఈ శిరీష, డి ఈ ఆనంద్ నాయకులు మా రబోయిన రాజు యాదవ్, మల్లేష్ యాదవ్, కోడిచెర్ల రాములు, శశాంక్, పవన్ మరియు కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఐ బొమ్మ రవి బెయిల్ పిటిషన్ డిసెంబర్ 3 కి వాయిదా...

హైదరాబాద్
దినపత్రిక): హైదరాబాద్ తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన పైరసీ వెబ్ సైట్ నిర్వాహకుడు ఐ బొమ్మ రవి నీ పోలీసులు మంగళవారం నాంపల్లి కోర్టు ముందు ఐదు కేసుల్లో హాజరు పరిచారు. ఈ కేసుల్లో పిటి వారెంట్ లకు కోర్టు అనుమతి లభించింది. రవి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై డిసెంబర్ 3న కోర్టు విచారణ చేపట్టనుంది. ఇప్పటికే రెండు విడుత ల్లో ఎనిమిది రోజులపాటు పోలీసులు రవిని ప్రశ్నించారు. న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రస్తుత పరిస్థితుల్లో రవికి త్వరలోనే బెయిల్ మంజూరు అయ్యే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. పోలీసులు విచారణలో రవి పైరసీ కార్యకలాపాలకు దూరంగా ఉంటానని సినిమాలకు సంబంధం ఉన్న ఏ పని చేయనని తెలిపినట్లు సమాచారం ఐ బొమ్మ అనే పేరుకు సంబంధించి ఐ అంటే ఇంటర్నెట్ అని బొమ్మ అంటే వైజాగ్ ప్రాంతంలో సినిమాను పిలిచే పదమని పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని అర్థం లోనే పేరు ఉపయోగించుకున్నట్లు రవి పోలీసుల విచారణ లో చెప్పినట్లు సమాచారం.






# ప్రసూతి వార్డులో పురుషులు ఉండడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

## -ఆస్పత్రిలో ఉన్న సీసీ కెమెరాలన్నీ పనిచేయాలని సూపరింటిండెంట్ కు ఆదేశం





నల్లగొండ, డిసెంబర్ 02
ప్రసూతి వార్డులో పురుషులు ఉండడం ఏంటని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ ను ప్రశ్నించారు. అలాగే వార్డులో ఉన్న వారందరినీ వెంటనే బయటికి పంపాలని హెచ్చరించారు. మంగళవారం నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు, చిన్నపిల్లల వార్డు, ఐసీయూ తదితర వార్డులలో తనిఖీలు నిర్వహించారు. కాగా ప్రసూతి వార్డులో పురుషులు ఉండడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తక్షణమే అందరిని బయటకు పంపించాలని, పురుషులను ప్రసూతి వార్డులోకి ఎందుకు అనుమ తించారని, డ్యూటీ డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, ఇదే విషయం పై జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ పై సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ప్రసవించిన మహిళలకు సహాయకులు ఎక్కువమంది ఉండడం వల్ల, చిన్న పిల్లలకు ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని, అందువల్ల ఎక్కువ మంది ఉండకుండా, కేవలం ఒక్కరు మాత్రమే సహాయకులుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. అనంతరం ఆసుపత్రిలోని ప్రతి వార్డులో ఉన్న సీసీ కెమెరాలు, ఆరుబయట వాహనాలు నిలిపే చోట ఇతర ముఖ్యమైన స్థలాలలో ఉన్న సీసీ కెమెరాలను ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయాలని ముఖ్యంగా ప్రధాన గేటు వద్ద ఉన్న సీసీ కెమెరాలు 24 గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ప్రత్యేకించి ఆటోలు నిలిపేచోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి, డాక్టర్ వందన, డాక్టర్ నగేష్ తదితరులు ఉన్నారు.



# ఆదరించండి ఆశీర్వదించండి.

## -సర్పంచ్ అభ్యర్థి గిట్ల శంకర్ రెడ్డి.



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్,2
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టిటిఎస్ సర్పంచ్ అభ్యర్థిగా గిట్లా శంకర్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద ఎత్తున అనుచరులు, అభిమానుల నడుమ మద్యాన్నం ర్యాలీగా బయలుదేరిన శంకర్ రెడ్డి, డప్పులు, వాయిద్యాలు, పూలహారాల మధ్య రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలు సమర్పించారు.నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన టి టి ఎస్ అంతర్గాం అభివృద్ధే నా ధ్యేయం. గ్రామ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తాను. పేదల సంక్షేమం, విద్య, రోడ్లు, తాగునీరు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెడతా. మీ ఆశీస్సులు నాకు బలం అంటూ గ్రామ ప్రజలను ఆశీర్వదించాలని కోరారు. ర్యాలీలో పాల్గొన్న స్థానిక యువకులు, పెద్దలు శంకర్ రెడ్డికి మద్దతు ప్రకటించారు.నామినేషన్ కేంద్రం వద్ద భారీ జనసమూహం, పూలమాలలు, జయజయధ్వానాలతో ఎన్నికల సందడి నెలకొంది.

# చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం -నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ, డిసెంబర్ 02 :
నియోజకవర్గ పరిధిలో 3వ రోజు, పలు గ్రామలలో నామినేషన్ల పర్వం నడిచింది. నామినేషన్ల కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులతో కలిసి రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లు అందజేశారు. కార్యక్రమములో ఎం.డి.మోషిన్ అలీ, చిర్ర మల్లయ్య యాదవ్, కట్టా మల్లేష్ గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, జడ మట్టయ్య, మిర్యాల మధుసూదన్, దైద జాన్సన్, నక్క నాగరాజు, పుట్టల సందీప్, కర్ర ఇంద్రా రెడ్డి, గౌరు శ్రీనివాస్, మాలవాత్ రవీందర్ నాయక్, బారేడ్డి అశోక్ రెడ్డి, భరత్, బిక్షా నాయక్, జావీద్, నాగవెల్లి యాదగిరి, అమిరేడ్డి శేఖర్ రెడ్డి, ధనావత్ ప్రకాష్ నాయక్, సచిన్ నాయక్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## జాతీయస్థాయి కరాటే పోటీల్లో బంగారు పథకం సాధించిన జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థి

(జగిత్యాల బ్యూరో):
ఏపీ లోని విశాఖపట్నం రాజీవ్ ఇండోర్ స్టేడియంలో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 27,28,29,30,తేదీలలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జగిత్యాల ఆల్ఫోర్స్ కాలేజీ లో ప్రథమ సంవత్సరం చదువుతున్న కె చైతన్య కుమితే ( ఫైట్ ) జూనియర్స్ 16 %శీ% 18 ఇయర్స్ విభాగంలో విశేష ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు సాధించాడు ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి గారు విద్యార్థి కి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక



మాడ్గులపల్లి, డిసెంబర్ 02
మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన కిన్నెర శంకర్, నన్నేబోయిన అంజయ్యలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, టిడిపి, బిజెపి, సిపిఎం బలపరిచిన, బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నన్నేబోయిన పార్వతమ్మ రమేష్ యాదవ్ కు మద్దతుగా, భారత రాష్ట్ర సమితి గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గడ్డం శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగు చెంది, అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తోపుచర్ల మాజీ సర్పంచ్ వల్లపుదాస్ యాకోబు, నన్నేబోయిన నాగయ్య, వేముల కాశయ్య, షేక్ రహీం, రాచూరి అంజయ్య, కేసాని చంటి, గ్రామపంచాయతీ వార్డు అభ్యర్థులు వేముల లక్ష్మణ్, వల్లపుదాస్ వేణు, మంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామపంచాయతీలను సందర్శించిన పోలీసు బృందం

మాడుగులపల్లి, డిసెంబర్ 02
మండలంలోని సమస్యాత్మక గ్రామ పంచాయతీలను, మిర్యాలగూడ రూరల్ సీ.ఐ పి.యన్ డి.ప్రసాద్, మాడుగులపల్లి ఎస్.ఐ కృష్ణయ్య, గ్రామ పోలీసు అధికారులతో యుక్తంగా గజలాపురం, పెద్దదేవులపల్లి, అభంగాపురం, తోపుచర్ల, ఆగమోత్కూర్, ఇందుగుల గ్రామాలను సందర్శించడం జరిగినది. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో, ప్రజలు అందరు తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, ఎన్నికల నియమాలను పాటిస్తూ, స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని, గ్రామాలలో మీటింగులు నిర్వహించి, ప్రజలకు ఎన్నికల గురించి అవగాహన కల్పించడం జరిగింది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కూడా సందర్శించడం జరిగిందని ఎస్.ఐ కృష్ణయ్య తెలిపారు.

# ఫ్రీ మ్యాట్రిక్స్ స్కాలర్షిప్ సద్వినియోగం చేసుకోగలరు

## -మండల విద్యాధికారి బాలు నాయక్



మిర్యాలగూడ, డిసెంబర్ 02
మండల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో, మండల విద్యాధికారి లావూరి బాలు మాట్లాడుతూ, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థులు 5వ తరగతి నుండి 10వ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తులు చేయుటకు అందరు సహకరించగలరు అని తెలియజేశారు. ఐదో తరగతి నుండి 8వ తరగతి వరకు బాలురకు 1000 రూపాయలు, బాలికలకు 1500 రూపాయలు, అదేవిధంగా 9, 10వ తరగతి విద్యార్థులకు 3500 స్కాలర్షిప్ మంజూరు అవుతుంది. కావున కుల, ఆదాయం, బ్యాంకు ఖాతా బుక్ జత చేసి, విద్యార్థులు ఆన్లైన్ చేసే విధంగా ప్రోత్సహించలని తెలియజేశారు. అదేవిధంగా పాఠశాలకు వచ్చిన పుస్తకాలు, యూనిఫార్మ్ ఆన్లైన్ చేయగలరని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్, వేణుధర్, రాఘవరెడ్డి శ్రీను, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కుక్కడం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఉర ప్రసన్న రాబర్ట్

## -నామినేషన్ లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ



మాడుగులపల్లి, డిసెంబర్ 02
మండలంలోని కుక్కడం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఊర ప్రసన్న రాబర్ట్ నామినేషన్ వేసే కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడుపాలుట్ల బాబయ్య, మాజీ సర్పంచ్ అల్లుబెల్లి గోవింద రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గుదే సత్యనారాయణ శర్మ, నూకపంగ సోమయ్య, పుట్ట పద్మ, తీరంశెట్టి కోటేశ్వర రావు, నకరికంటే శ్రీను, నూకపంగా రామ స్వామి, షేక్ మస్తాన్, షబ్బీర్, యుగేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



(జగిత్యాల బ్యూరో).
జగిత్యాల పట్టణ 14వ వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ తాజా మాజీ కౌన్సిలర్ లు కూతురు పద్మ బద్దం జగన్ మోహన్ రెడ్డి కూతురు రాజేష్ కోరే గంగమల్లు పిట్ట ధర్మరాజు పంబాల రాము తిరుమలయ్య గంగన్న లింగారెడ్డి చెట్పల్లి సుధాకర్ కూతురు శేఖర్ దుమాల రాజ్ కుమార్ డిఈ ఆనంద్ ఏఈ అనిల్ పట్టణ వార్డు ముఖ్య నాయకులు మున్సిపల్ సిబ్బంది

# బి ఆర్ఎస్ అభ్యర్థిగా ఒగ్గు సాయికిరణ్

## -భారీ ర్యాలీతో వార్డు నెంబర్లతో నామినేషన్- 400 మందితో భారీ నామినేషన్
## - బ్యాండు చప్పుడు తో నృత్యాలతో నామినేషన్ వేసిన సర్పంచ్ అభ్యర్థి







జోగిపేట్
ఆందోల్ నియోజకవర్గం లో మంగళవారం రెండో విడత సర్పంచ్ నామినేషన్లు. వేయడంతో నేరేడు గుంట గ్రామ బి ఆర్ఎస్ అభ్యర్థిగా ఒగ్గు సాయి కిరణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థిగా నాపై నమ్మకంతో నిలబెట్టిన నేరడి గుంట గ్రామ ప్రజలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంప్ నిర్వహిస్తానని ప్రతి ఆడపిల్లకు పెళ్ళికానుక పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ అభ్యర్థిగా నన్ను నిలబెట్టినందుకు. మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు.తాజా మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్ బి ఆర్ ఎస్ మండల వైస్ ప్రెసిడెంట్గా పత్తి వీరేశం ప్రతి గ్రామపంచాయతీ నిధులను గ్రామానికి తీసుకువస్తానని ముఖ్యంగా యువకులకు క్రీడా పోస్రాంతో జిల్లాలో ఒక నేరడి గుంట గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అదేవిధంగా ప్రతి నిధులని గ్రామ అభివృద్ధికి ఏ విధంగా తీర్చిదిద్దాలని ముందడుగు వేస్తానని నేరేడు గుంట గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వారధి సతీష్ మాజీ ఎంపీటీసీ సంగమేశ్వరగొల్ల నారాయణ పరిపూర్ణం కోదండ కృష్ణ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు మిద్దెల శ్రీధర్ రెడ్డి సీనియర్ నాయకులు ఉసిరిక పల్లి వీరయ్య వార్డ్ మెంబర్ మహేష్ సుధాకర్ కృష్ణ మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

---

# సర్పంచ్‌ని గెలుపిద్దాం!

ఓటు అంటే...
బూటకపు మాటకాదు
డబ్బు ఉన్నోడి వాటా కాదు
రాజ్యాంగం మనకిచ్చిన
ప్రజాస్వామ్య హక్కు
ఓటొక ఆయుధం
గెలుపుకైనా ఓటమికైనా వారధి -
నమ్మించి ముంచేటోనికి లొంగకు

అరచేతిలో సుక్కల్ని సూపిస్తనంటడు -
ఆకాసమెత్తు అభివృద్ధిచేస్త అంటడు
ఒక పూట బతుకుల్లో చిల్లర జల్లి
అయిదేల్లు అంగడిపాలు జేస్తడు

ఆ పూట.. ఖరీదైన మాటలుజెప్పి
వన్నెలెన్నోజూపి వలవేస్తుంటడు
తెల్లారితే ముదురే పొగరబోతులు

ఎవడైతెనెం మన మంచి కోరనోడు
అభివృద్ధి ఆటంకంగావించెటోడొద్దు
ఆలోచించి అభివృద్ధినే ఎన్నుకో!

ఖాళైన కడుపు నింపుకునే
కుళ్లు రాజకీయాన్ని పసిగట్టు -
వాన్నివీన్ని నమ్మి ఆగమంగాక
ఆహోర్నిశలు కృషిజేసెటోన్ని

అందరిలో మంచోన్ని ముందుంచు
అభివృద్ధిగావించేటోన్నే ఎంచుకో!

అలవోకగ నమ్మి మోసపోకుమా
అయిదేల్లు బానిసగాక బ్రతుకు.

**- కోవూరి నర్సింలు**
**గురుకుల టీచర్, సంగారెడ్డి జిల్లా.**

---

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తగదు -వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల

కనిగిరి టౌన్,
డిమాండ్.. చేశారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకువైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల 6 వార్డు మాచవరం లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో,వార్డు అధ్యక్షులు సూరసాని చిన్న కాశిరెడ్డి(రాజబాబు) అధ్యక్షుతన నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



మాట్లాడుతూ, కోటి సంతకాల ప్రజా ఉద్యమంతో ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. మాజీ సీఎం జగన్ గారు పేద ప్రజలకు అందుబాటులో వైద్య విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రం లో 17 మెడికల్ కళాశాలకు శ్రీకారం చుట్టారన్నారు.పీపీపీ విధానం ద్వారా ప్రభుత్వం ప్రైవేటుపరంగా మెడికల్ కాలేజీలను నడిపితే పేద ప్రజలకు వైద్య విద్య అందుబాటులో ఉండదన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఇక కార్పొరేట్ కబంధ హస్తాల్లోకి చేరి మెడికల్ సీటు అంటే రూ. కోట్లు పెట్టి కొనుక్కోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. అదే మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహిస్తే మెడికల్ సీట్ల నుంచి అనుబంధ ఆస్పత్రి వరకూ ప్రజలకు సేవలు సక్రమంగా అందుతాయన్నారు.
ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,సూరసాని మోహన్ రెడ్డి,సూరసాని నరసారెడ్డి,సిరుప గోవర్ధన్ రెడ్డి,బాపట్ల కొండలరావు, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, దాసరి మురళి,అయిమల్ల నాగమణి,సూరసాని చంద్రశేఖర్ రెడ్డి,పలుకూరి భాస్కర్,చిల్లసాయి వంకదారి రాజా, యనమల గోవింద్ రెడ్డి,కాసుల బాల గురవయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పెంచలయ్య హత్యకు నిరసనగా జిల్లా బంద్ సందర్భంగా రాస్తారోకో

కావలి,
కామ్రేడ్ పెంచలయ్య హత్యకు నిరసనగా వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు ఇచ్చిన నెల్లూరుజిల్లా బంద్ పిలుపులో భాగంగా మంగళవారం కావలిలో ఏరియా ఆసుపత్రి వద్ద నుండి వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శనగా బయలుదేరి కోర్టుదగ్గర నుండి తిరిగి ఆర్టిసిబస్టాండు సెంటర్ కు ప్రదర్శన గాచేరుకొని అక్కడ రాస్తారోకో నిర్వహించడం జరిగింది.దీనివలన వాహనాలు భారీగా ఆగిపోవడం జరిగింది.
ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు పసుపులేటి పెంచలయ్య,సిపిఐ నాయకులు కోపర్తి నాగరాజు,సిపిఐ ఎంఎల్ నాయకులుఎల్. లక్ష్మారెడ్డి, ఎం ఆర్ పి ఎస్ నాయకులు జి వెంకటేశ్వర్లు, యు డి ఎస్ యు మాజీ నాయకులు కే భాస్కర్, మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఆర్డిటి కాలనీలో నివాసం ఉంటున్న సిపిఎం కార్యకర్త ప్రజా కళాకారుడు కామ్రేడ్ పెంచలయ్యను గంజాయి మూకలు హత్య చేయడాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా ఖండిస్తు



ఆయనకు జోహార్లు అర్పిస్తున్నామని అన్నారు. పెంచలయ్య నివాసం ఉంటున్న కాలనీలో గంజాయి డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాలు ను అమ్మకుండా ఆ కాలనీలో యువతని ప్రజలను చైతన్య పరుస్తూ మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయడంతో గంజాయి మూకలు పథకం ప్రకారం హత్య చేశారని ఇలాంటి మూకలనుకఠినంగా శిక్షించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలు ఈ రాష్ట్రంలో లేకుండా చేస్తామని చెప్పిందని అధికారంలోకి వచ్చిన తరువాత చూసి చూడనట్లుగా ఉన్నదని దీనివలన గంజాయి అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం గంజాయి



ఇతర మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలని గట్టి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ గంజాయి అంతిమించే వరకు గతంలో జరిగిన సారా పోరాటం లాగా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ వెంకయ్య.పి తిరుపాలు,వై. కృష్ణమోహన్, బి కృష్ణయ్య,జై మధుసూదన్ రావు, సిపిఐ నాయకులు పి.బోస్ ,డి దర్గా బాబు,ఎమ్మార్పీఎస్ నాయకులు చేవూరికిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పి.వినీల్, ఎస్.కె అహ్మద్,డివైఎఫ్ఐ నాయకులుకే.చెన్నయ్య,మహిళా సంఘం నాయకులుఎం.శైలజ ఎస్ కె షబీర షామీమా తోపాటు వామపక్ష ప్రజా సంఘాలలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# స్థానిక సంస్థల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

న్యాల్కల్



న్యాల్కల్ మండలం హుస్సేన్ నగర్ గ్రామంలోలి మండల పార్టీ అధ్యక్షులు రవీందర్,ఉమేష్ పాటిల్, మాజి సర్పంచ్ హనీఫ్ ,పాండు పాటిల్, విఠల్ ,వెంకటేశం, ఆధ్వర్యంలో సుశీలమ్మ, శాందాస్ మెలిగే,వినోద్ మెలిగే 30 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బిఆర్ఎస్ లో చేరారు. శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు బిఆర్ఎస్ లో చేరిన వారికి గులాబీ కండువాలు వేసి స్వాగతించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ:కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను నమ్మలేక ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిపించి పార్టీ పటిష్టత కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రవి కుమార్,సంజీవ్, నాయకులు కైరాత్ పటేల్, అశోక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

# కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన నాయకులు

## గులాబీ కండువా లతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

ఝరసంఘం



ఝరాసంగం మండలం కేంద్రం లో టి.సంగమేశ్ మారత్తమ్మ , రౌఫ్ మరియు 20 మంది కాంగ్రెస్ పార్టీ కి చెందిన ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది...వారికి గులాబీ కండువాలు తో బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ .ఈ సంధర్బంగా వారు మాట్ల ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి బొగ్గుల సంగమేశ్వర్, మాజి సర్పంచ్ లు జగదీశ్వర్ ,శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఏజెస్ బాబా,మాజి ఉప సర్పంచ్ లు బషీర్,హమీద్, నాగన్న పటేల్, సజ్జన్ నగేష్,బాల్ రాజ్, అతీక్ ,విలాస్, సామెల్, అజర్, సద్దాం తదితరులు పాల్గొన్నారు...

# సర్పంచులకు 170..వార్డులకు 618 నామినేషన్లు

ఝరాసంగం,డిసెంబర్ 2)



:ఝరాసంగం మండలంలో గల 33 గ్రామపంచాయతీ సర్పంచ్ పదువుల గాను 170 నామినేషన్లు దాఖలు అయ్యాయి.అదేవిధంగా ఆయా పంచాయతీల్లో గల వార్డులకు గాను మొత్తం 618 నామినేషన్లు దాఖలయ్యాయి.చివరి రోజున మంగళవారం రాత్రి వరకు సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకై అభ్యర్థులు వరుసలో ఉండి నామినేషన్లు దాఖలు చేశారు.ఒక మంగళవారం రోజునే సర్పంచ్ ల కు 85,వార్డు సభ్యులకై 420 నామినేషన్లు దాఖలైనట్లు ఝరాసంగం ఎంపీడీవో మంజుల తెలిపారు.

# గ్రామ అభివృద్ధే నా ఏకైక లక్ష్యం

కోహిర్/ జహీరాబాద్)



సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటిపల్లి రత్నం ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని చెప్పారు. , గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. మౌలిక వసతుల మెరుగులు, పాథ్‌లైటింగ్, శుద్ధి నీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, వ్యవసాయానికి మద్దతు, మహిళల సాధికారతప్రతి రంగంలో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా యువత గ్రామ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల నమ్మకానికి తగిన విధంగా సేవలు అందిస్తూ వెంకటాపూర్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

# శ్రీ భగవద్గీత మందిరం 56వ వార్షికోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి,
కావలి పట్టణం రైల్వే రోడ్డులో ఉన్న గీతామందిరంలో శ్రీ భగవద్గీత మందిరం 56వ వార్షికోత్సవ మహోత్సవం సోమవారం భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఉదయం నుండి మందిర ప్రాంగణం మంత్రోచ్చారణలు, భజనల నినాదాలతో మార్మోగిపోతూ ఆధ్యాత్మిక వాతావరణాన్నిసంతరించుకుంది.ఈ కార్యక్రమానికి చేరుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి కమిటీ సభ్యులు సంప్రదాయ పద్ధతిలో ఘనస్వాగతంపలికారు. శాలువాకప్పి,పుష్పగుచ్ఛాలతో సత్కరించగా భక్తులు హర్షాతిరేకంతో స్వాగతం తెలిపారు.ఎమ్మెల్యేగీతా పీఠంలో స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేకపూజలునిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"కావలి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంసుఖశాంతులతో,ఆరోగ్యసంపదలతో ఉండాలని శ్రీ భగవద్గీత స్వామి వారి ఆశీస్సులు అందాలని కోరుకుంటున్నాను" అని ఆభక్తితో చెప్పారు.పూజ సమయంలో గీతా శ్లోకాల నాదం, దీపారాధన,భక్తుల భక్తి పరవశం ఆధ్యాత్మికతను మరింత పెంచాయి.కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తజనం పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను జాజ్వల్యంగా మార్చారు.



# రాజ్ నిడుమోరుతో సమంత ఏడడుగులు

## -రూమర్స్‌ను నిజం చేసిన జంట



టాలీవుడ్ స్టార్ నటి సమంత గత కొన్ని రోజులుగా నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. అందుకు కారణం రెండో పెళ్లే. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరుతో సమంత డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంత కాలంగా తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. త్వరలో వీరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు ఆ రూమర్సే నిజమయ్యాయి. సామ్-రాజ్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. కోయంబత్తూర్‌లోని ఇషా యోగా సెంటర్లో గల లింగ భైరవి ఆలయంలో వీరి వివాహం జరిగింది. దక్షిణాది సంప్రదాయం ప్రకారం వీరు పెళ్లి చేసుకున్నారు. ఎరుపు రంగు కంచిపట్టు చీరలో సమంత ఎంతో అందంగా రెడీ అయ్యారు. ఉదయం నిశ్చితార్థం, ఆ వెంటనే పెళ్లి కూడా జరిగిపోయింది. ఈ వేడుకకు దగ్గరి బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. ఈ శుభవార్తను సమంత ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ మేరకు పెళ్లి ఫొటోలను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు, అభిమానులు సామ్-రాజ్ జంటకు శుభకాంక్షలు చెబుతున్నారు. పలువురు సెలబ్రిటీలు సైతం శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.



# 'స్పిరిట్'లో ఐటమ్ బాంబ్

రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ అనగానే అంచనాలు ఏ రేంజ్ లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మాస్, యాక్షన్, వయొలెన్స్.. ఇవే గుర్తొస్తాయి. కానీ ఈ సినిమాలో గ్లామర్ టచ్ కూడా గట్టిగానే ఉండబోతోందని తాజా సమాచారం. వంగా ప్లాన్ చేస్తున్న ఆ స్పెషల్ ఎలిమెంట్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. యాక్షన్ కు కాస్త విరామం ఇస్తూ, ఆడియన్స్ ను ఉర్రూతలూగించడానికి ఒక క్రేజీ ప్లాన్ వేశారు. పాన్ ఇండియా సినిమా అన్నాక ఒక స్పెషల్ సాంగ్ ఉండటం ఈ మధ్య కామన్ అయిపోయింది. అదిరిపోయే బీట్స్, మాస్ స్టెప్పులు ఉంటేనే ఆడియన్స్ కు ఆ కిక్ వస్తుంది. ఇప్పుడు 'స్పిరిట్'లో కూడా అలాంటి ఒక మాస్ నంబర్ ను ప్లాన్ చేశారట. దీనికోసం టాలీవుడ్ భామలను కాకుండా, బాలీవుడ్ నుంచి ఒక టాలెంటెడ్ అండ్ గ్లామరస్ బ్యూటీని రంగంలోకి దింపుతున్నట్లు తెలుస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం.. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ బ్యూటీ హుమా ఖురేషిని సంప్రదించినట్లుతెలుస్తోంది. గ్లామర్ తో పాటు నటనలోనూ మంచి గుర్తింపు ఉన్న హుమా, ప్రభాస్ పక్కన చిందేస్తే ఆ జోష్ వేరే లెవెల్ లో ఉంటుంది. ఆమె కూడా ఈ భారీ ప్రాజెక్ట్ లో భాగం కావడానికి, ముఖ్యంగా ప్రభాస్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి సానుకూలంగా స్పందించిందని టాక్. హుమా ఖురేషికి సౌత్ ఇండస్ట్రీ కొత్తేమీ కాదు. గతంలో రజినీకాంత్ 'కాలా', అజిత్ 'వలిమై' వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఒక పూర్తి స్థాయి మాస్ మసాలా సాంగ్ లో, అదీ ప్రభాస్ లాంటి కటౌట్ పక్కన ఆడిపాడటం అంటే ఆమె క్రేజ్ మరింత పెరగడం ఖాయం. సందీప్ వంగా మార్క్ టేకింగ్ లో ఈ పాట ఎంత వెరైటీగా, ఎంత బోల్డ్ గా ఉంటుందో అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రభాస్ ఇప్పటికే బల్క్ డేట్స్ ఇచ్చి ఫుల్ బిజీగా ఉన్నారు. ఈ స్పెషల్ సాంగ్ ను షూట్ చేయడానికి త్వరలోనే ఒక ప్రత్యేకమైన సెట్ వేయనున్నారట. మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఇప్పటికే దీనికోసం ఒక క్యాచీ ట్యూన్ రెడీ చేశారని, అది థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమని ఇన్ సైడ్ టాక్. 'స్పిరిట్'లో యాక్షన్ తో పాటు గ్లామర్ డోస్ కూడా దట్టించారని అర్థమవుతోంది. హుమా ఖురేషి ఎంట్రీ వార్త నిజమైతే, మాస్ ఆడియన్స్ కు పండగే. సీరియస్ పోలీస్ డ్రామాలో ఈ స్పెషల్ సాంగ్ ఏ సందర్భంలో వస్తుందో, వీరిద్దరి కెమిస్ట్రీ స్క్రీన్ పై ఎలా పండుతుందో చూడాలంటే సినిమా వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.



# పెళ్లి తర్వాతా రకుల్ కెరీర్ ఏం మార్లేదు!

రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు సినిమాలకు దూరమై నాలుగేళ్లవుతుంది. కొండపొలం తర్వాత అమ్మడు పూర్తిగా హిందీకే పరిమితమైంది. అక్కడ అవకాశాలకు కొదవలేదు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుంది. జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రయాణం సాగిస్తుంది. హిట్లు కంటే ప్లాపు లే ఎక్కువ కనిపిస్తున్నాయి. మరి నటిగానైనా మార్క్ వేసిందా? అంటే! ఆ రేంజ్ పెర్ఫార్మెన్స్ ఏ సినిమాలోనూ ఇవ్వలేదు. ఖాళీ లేకుండా సినిమాలు చేస్తుందనే మాట తప్ప? అంతకు మించి ఇప్పటి వరకూ హిందీలో రకుల్ సాధించింది ఏం లేదు.

**సక్సెస్ కు ఆమడ దూరంలో:**

గత ఏడాది ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. నిర్మాత జాగీభగ్నానీ తో ప్రేమ బంధానికి ఫుల్ స్టాప్ పెట్టి స్టాప్ పెట్టి ఓ ఇంటిదైంది. సాధారణంగా వివాహమైతే జీవితంలో కొత్తగా మార్పులొస్తాయంటారు. కెరీర్ మరింత గొప్పగా మారుతుందని అంటారు. కానీ రకుల్ విషయంలో అలాంటి అద్భుతాలేవి జరగలేదు. కేవలం ఛాన్సులు అందుకోవడం వరకే పరిమితమైంది తప్ప! సక్సెస్ కు మాత్రం ఇంకా దూరంలోనే ఉంది. 2026 ఫిబ్రవరికి రకుల్ కి పెళ్లై రెండేళ్లు పూర్తవుతుంది. మరి ఈ శుభ సందర్భంలో కొత్త మార్పు ఏదైనా చోటు చేసుకుంటుందేమో చూడాలి.

**ఆ సినిమా రిలీజ్ లేనట్లేనా:**

కానీ రకుల్ ప్రీత్ సింగ్ ఏడాది గ్రాఫ్ చూస్తే అవకాశాల పరంగానూ బాగా డౌన్ లో కనిపిస్తుంది. ఈ ఏడాది అమ్మడు కేవలం రెండు సినిమాల్లోనే నటించింది. %-%మేరీ హాస్బెండ్ కీ బివీ%-% అనే చిత్రంలో నటించింది. అలాగే దేదే ప్యార్ దే 2 లోనూ నటించింది. ఈరెండు ఇప్పటికే రిలీజ్ అయ్యాయి. కానీ వాటి ఫలితాలు నిరాశపరిచాయి. %-%ఇండియన్ 3%-% లోనూ నటించింది. కానీ ఆ సినిమా ఇంత వరకూ రిలీజ్ కు నోచుకోలేదు. వాస్తవానికి ఏడాది ఆరంభంలోనే రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది గానీ కొత్త ఏడాది వస్తున్నా? రిలీజ్ అవ్వలేదు.

**2026 లో రకుల్ జోరు తగ్గేనా?**

దీంతో రిలీజ్ అవుతుందా? లేదా? అన్న సందేహాలు మొదలయ్యాయి. దర్శకుడు శంకర్ వరుస పరాజయాల్లో ఉన్న నేపథ్యంలో రిలీజ్ చేస్తే సక్సెస్ అవుతుందా? లేదా? అన్న ఆందోళన కూడా నిర్మాతల్ని వెంటాడుతుంది. దీంతో సినిమా ల్యాబ్ కే పరిమితమైంది. ప్రస్తుతం రకుల్ చేతిలో ఉంది ఒకే ఒక్క చిత్రం. అదే పతీ పత్నీ ఔర్ వాహ్ దూ అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ కూడా నత్త నడకన జరుగుతోంది. అన్ని పనులు పూర్తిచేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. మరి కొత్త ప్రాజెక్ట్ ల సంగతేంటి? అంటే ఆ సన్నివేశం ఎక్కడా కనిపించలేదు



# లెజెండరీ దర్శకుడి బయోపిక్‌లో తమన్నా..

కెరీర్‌లో విభిన్నమైన పాత్రలతో దూసుకుపోతున్న నటి తమన్నా భాటియాకు బాలీవుడ్ నుంచి మరో ప్రతిష్ఠాత్మక అవకాశం వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. భారతీయ సినిమా దిగ్గజ దర్శకుల్లో ఒకరైన వి. శాంతారాం జీవితకథ ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్‌లో ఆమె నటించనున్నారని సమాచారం. ఈ చిత్రంలో శాంతారాం భార్య, అలనాటి ప్రముఖ నటి సంధ్య పాత్రలో తమన్నా కనిపించనున్నట్లు తెలుస్తోంది.

ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'చిత్రపతి వి. శాంతారాం' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. బాలీవుడ్ యువ నటుడు సిద్ధాంత్ చతుర్వేది టైటిల్ రోల్‌లో నటిస్తుండగా, జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన 'నటసామ్రాట్' చిత్ర దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే ఈ బయోపిక్‌కు దర్శకత్వం వహించనున్నారు. వి. శాంతారాం దర్శకత్వంలో వచ్చిన అనేక చిత్రాల్లో సంధ్య హీరోయిన్‌గా నటించారు. హిందీ, మరాఠీ భాషల్లో ఆమెకు మంచి గుర్తింపు ఉన్న నేపథ్యంలో ఈ బయోపిక్‌లో ఆమె పాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.ఈ కథ విన్న వెంటనే తమన్నా పాత్ర చేయడానికి ఎంతో ఆసక్తి చూపి అంగీకరించినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా విభిన్నమైన కథలను ఎంచుకుంటున్న ఆమె కెరీర్‌లో ఈ పాత్ర మరో మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. వి. శాంతారాం సినీ ప్రస్థానం, ఆయన ప్రయోగాలు, వ్యక్తిగత జీవితంలోని కీలక ఘట్టాలను ఈ చిత్రంలో ఆవిష్కరించనున్నారు

# రూమర్లు ఉచిత పీఆర్ లాంటివంటూ సోషల్ మీడియాలో సెటైర్



ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్ తనపై వస్తున్న డేటింగ్ రూమర్లకు నవ్వుతూ సమాధానమిచ్చారు. నటుడు ధనుష్‌తో ఆమె రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ కొంతకాలంగా జరుగుతున్న ప్రచారంపై ఆసక్తికరంగా స్పందించారు. ఇలాంటి పుకార్లను తాను ఉచిత ప్రచారంగా (ఫ్రీ పీఆర్) భావిస్తానంటూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు.మృణాల్ తన ఇన్‌స్టా హ్యాండిల్‌లో ఒక వీడియోను షేర్ చేశారు. అందులో ఆమె తలకు నూనె పెట్టిస్తుండగా గట్టిగా నవ్వుతూ కనిపించారు. ఈ వీడియోకు, "వాళ్ళు మాట్లాడుకుంటారు... మనం నవ్వుకుంటాం. రూమర్లు అంటే ఫ్రీ పీఆర్. నాకు ఉచితంగా వచ్చేవి ఇష్టం" అంటూ ఫన్నీ క్యాప్షన్ జోడించారు. ఆమె ఏ పుకారు గురించి మాట్లాడుతున్నారో ప్రత్యేకంగా చెప్పకపోయినా, ఇది ధనుష్‌తో తనపై వస్తున్న వదంతుల గురించేనని నెటిజన్లు భావిస్తున్నారు.కొంతకాలంగా మృణాల్, ధనుష్ మధ్య ఏదో ఉందంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల వారణాసి నుంచి దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్‌తో కలిసి ఉన్న ఫోటోలను ధనుష్ పోస్ట్ చేయగా, మృణాల్ దానిపై స్పందిస్తూ "ఎంత అద్భుతమైన ప్రయాణం! బ్లాక్‌బస్టర్! కల్ట్! లెగసీ!" అని కామెంట్ చేశారు. దీంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. ఈ నేపథ్యంలో మృణాల్ తాజా పోస్ట్ ప్రాధాన్యత సంతరించుకుంది.ఇక సినిమాల విషయానికొస్తే, మృణాల్ ప్రస్తుతం వరుణ్ ధావన్‌తో కలిసి 'హై జవాని తో ఇష్క్ హెూనా హై' అనే హిందీ చిత్రంలో నటిస్తున్నారు. ఇది ఒక రొమాంటిక్ కామెడీ చిత్రంగా తెరకెక్కుతోంది